క్లుప్తంగా

నేడు ఇంటర్వ్యూలు

శావల్యాపురం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నేడు బ్యాంకు అధికారుల సమక్షంలో దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రభుత్వ నిబంధనలు మేరకు మండల స్థాయిలో బీసీ కార్పొరేషన్-16, ఈబీసీ-08, కాపు కార్పొరేషన్ ద్వారా-04 యూనిట్స్ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు వచ్చినట్లు తెలిపారు.

మున్సిపల్ వేలం వాయిదా

చిలకలూరిపేట: పురపాలక సంఘ పరిధిలో వివిధ మార్కెట్‌లలో అశీలు వసూలు చేసుకునేందుకు మంగళవారం పురపాలక సంఘ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన బహిరంగ వేలం ఆశించిన పాట మొత్తం రానందున వాయిదా వేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు తెలిపారు. తిరిగి ఈ వేలం పాట గురువారం ఉదయం 11 గంటలకు పురపాలక సంఘ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహిస్తామని తెలిపారు.

క్షయ నివారణపై అవగాహన

యడ్లపాడు: పొగతాగడం, మద్యం సేవించడమే క్షయవ్యాధి రావడానికి ప్రధాన కారణమని యడ్లపాడు పీహెచ్‌సీ ఎంపీహెచ్‌ఏ కె.నాగమణి తెలిపారు. నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని తిమ్మాపురం వసంత ఇండస్ట్రీస్ నూలుమిల్లులో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో క్షయ వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. అనంతరం కార్మిక కుటుంబాలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ఎన్ సువర్ణ కుమారి, మిల్లు హెచ్‌ఆర్ మేనేజర్, సంస్థ ప్రతినిధులు వై. ప్రసాదరావు, పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు ఈకేవైసీ అనుసంధానం

వినుకొండ: తహసీల్దార్ సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో పట్టణంలోని హాస్టల్ విద్యార్థులకు రేషన్ కార్డు ఈకేవైసీ నిర్వహించారు. రేషన్ కార్డులకు ఆధార్ ఈకేవైసీ అనుసంధానం కానీ వాటిని అనుసంధానం చేసే కార్యక్రమం 31వ తేదీతో ముగిస్తున్నందున చాలా మంది హాస్టల్ విద్యార్థులు ఈకేవైసీ రేషన్ కార్డులకు అనుసంధానం కానందున వారి విద్యాసమయం నష్టపోకుండా నేరుగా హాస్టల్లోకి రేషన్ డీలర్ల ను, గ్రామరెవెన్యూ అధికారులను పంపి ఈకేవైసీ చేయిస్తున్నారు. వినుకొండ పట్టణంలోని హాస్టల్ విద్యార్థులు, వేరే మండలానికి చెందిన వారి ఆధార్ కార్డుల ఈకేవైసీలను రేషన్ కార్డులకు లింక్ చేయించడం జరిగింది.

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్లాష్ మాబ్



నరసరావుపేట రూరల్: మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఏఎంరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు మంగళవారం పట్టణంలో ప్లాష్‌మాబ్ నిర్వహించారు. పల్నాడు బస్టాండ్, మోర్ సెంటర్, ప్రకాష్‌నగర్, రిక్షా సెంటర్, ఆర్టీసీ బస్టాండ్ వద్ద విద్యార్థులు నిర్వహించిన ప్లాష్‌మాబ్ ఆకట్టుకుంది. యువత మాదక ద్రవ్యాల వ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సందేశాన్ని ప్లాష్‌మాబ్ ద్వారా అందించారు. డ్రగ్స్ వద్దు ఆరోగ్యకరమైన జీవనశైలి ముద్దు అంటూ సందేశాన్ని తెలియజేశారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషిచేస్తున్న పోలీసు శాఖకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను, అధ్యాపకులను కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్. మల్లికార్జున్, డిప్లొమా ప్రిన్సిపల్ డాక్టర్ కె.కృష్ణారెడ్డి, అకడమిక్ డీన్ డాక్టర్ ఎం.కిశోర్‌రెడ్డి అభినందించారు.

నాదెండ్లలో నేడు రుణమేళా

నాదెండ్ల: మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం ఉదయం 10.30 గంటలకు 2024–25 ఏడాదికి గాను బీసీ, ఈబీసీ, కాపు, జనరిక్ ఫార్మసీ రుణ అర్హత మేళా నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో స్వరూపరాణి చెప్పారు. రుణమేళాకు బ్యాంకు అధికారులు, సెలక్షన్ కమిటీ సభ్యులు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

ముస్లిం సోదరులు శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లాలి

ఎడ్వర్డుపేట ఇఫ్తార్‌లో ఆకాంక్షించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు వడ్డిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

రొంపిచర్ల: ముస్లిం సోదరులు అందరూ శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. మండలంలోని ఎడ్వర్డుపేట గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, యర్రయ్య పవిత్ర రంజాన్ మాస ఉపవాసదీక్షల సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులకు భోజనాలు వడ్డించి ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా గోపిరెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు అంకుటిత దీక్షతో నెల రోజులు కఠినమైన ఉపవాస దీక్షను చేస్తారని అన్నారు. తమ కోరికలను నెరవేర్చాలని అల్లాను ప్రార్థిస్తూ ఐదు పూటలా నమాజ్ ప్రార్థనలు చేస్తారని చెప్పారు. శాంతి సామరస్యాలకు, సోదర భావానికి, త్యాగనిరతికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పడాల సాంబశివారెడ్డి, మండల పార్టీ నాయకులు కురగంటి శ్రీనివాస రెడ్డి, పచ్చవ రవీంద్ర బాబు, పానుగోటి వెంకట్రావు, పడాల హనిమిరెడ్డి, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛతే లక్ష్యంగా పనిచేయాలి

చిలకలూరిపేట ఎంపీడీవో శ్రీనివాసరావు

నాదెండ్ల: గ్రామాల్లో స్వచ్ఛతే లక్ష్యంగా పంచాయతీ సిబ్బంది పనిచేయాలని చిలకలూరిపేట ఎంపీడీవో శ్రీనివాసరావు చెప్పారు. నాదెండ్ల ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రంలో గత రెండు రోజులుగా జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో రెండో రోజు చిలకలూరిపేట మండలంలోని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రలు, గ్రీన్‌గార్డులకు శిక్షణ నిచ్చారు. శిక్షకులుగా పంచాయతీ కార్యదర్శులు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో పూర్తిగా చెత్త సేకరణ లక్ష్యంగా పని చేసి తద్వారా పంచాయతీకి అదనపు ఆదాయం సమకూర్చుకోవాలన్నారు. అనంతరం ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని సందర్శించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. మంగళవారం రెండో రోజు కార్యక్రమం జరగనుంది. బుధ, గురువారాల్లో యడ్లపాడు మండల సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. కార్యక్రమంలో నాదెండ్ల ఎంపీడీవో స్వరూపరాణి, చిలకలూరిపేట, నాదెండ్ల ఈవోపీఆర్డీలు పూర్ణచంద్రరావు, లక్ష్మీ నిర్మలాకుమారి, కార్యదర్శులు మక్కెన సుబ్బారావు, మారుతిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈద్గా వద్ద ప్రార్థనలకు ఏర్పాట్లు చేయాలి

చిలకలూరిపేట: పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్‌లో ఉన్న ఈద్గా మైదానంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రార్థనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అంజుమన్ ఏ ఇస్లామియా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ జాన్ పీర్, షేక్ అహమ్మద్‌లు కోరారు. ఈ మేరకు వారు మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబుకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈద్గా వద్ద రంజాన్ నాడు ప్రార్థనలకు వేలాదిగా భక్తులు వచ్చే క్రమంలో అక్కడ మురుగు కాల్వల శుభ్రత, ఆక్రమణల తొలగింపు, ఫ్లెక్సీల తొలగింపు వంటి పనులు నిర్వహించాలని కోరారు.

ఆన్‌లైన్‌లో ధృవీకరణ పత్రాలు నమోదు చేయాలి

హౌసింగ్ డీఈ ఎస్.శ్రీనివాసరావు

శావల్యాపురం: ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో అర్హత కల్గియున్న లబ్ధిదారులందరూ గ్రామసచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ డీఈ ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో వీఆర్వోలు, సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెలాఖారులోగా లబ్ధిదారులు సమగ్ర ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. శావల్యాపురం మండలం-741, బొల్లాపల్లి-1250, నూజెండ్ల-432, ఈపూరు-1010, వినుకొండ రూరల్ మండలం-707, అర్బన్-173 దరఖాస్తులు అందినట్లు తెలిపారు.

మున్సిపల్ కార్మికులకు పూర్తినెల జీతం ఇప్పించండి

కార్మికశాఖ అధికారికి కార్మికులు వినతి



కార్మికశాఖ అధికారికి సమస్యలు విన్నవిస్తున్న నాయకులు, కార్మికులు

నరసరావుపేట: గత ఆరేళ్లుగా పురపాలక సంఘంలో పనిచేస్తున్న తమకు పూర్తినెల జీతం రూ.21 వేలతో పాటు ఇతర అలవెన్స్‌లు ఇప్పించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూ)కు చెందిన కార్మికులు కోరారు. ఈ మేరకు మంగళవారం కార్మికశాఖ అధికారి ధనలక్ష్మిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షులు శిలార్ మసూద్ మాట్లాడుతూ సుమారు 40 మంది కార్మికులు గత ఆరేళ్ల నుంచి ఆప్కాస్ ద్వారా పురపాలక సంఘంలో పనిచేస్తున్నారన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ కూడా వారి జీతాల నుంచి మినహాయించుకుంటున్నారన్నారు. అయితే మున్సిపల్ అధికారులు వీరికి రోజుకు రూ.700లు చెల్లించకుండా నెలమొత్తం పనిచేసినా కేవలం పదిరోజులు లేదా 15 రోజులకే రూ.5 నుంచి రూ.8 వేల వరకు చెల్లిస్తున్నారన్నారు. అదేమని అడిగితే మీరు మా ఉద్యోగులు కారని, పొరుగు ఉద్యోగులని, మేం ఇచ్చేది ఇంతే, మీకు ఇష్టమైతేనే పనిచేయమని అంటూ పనికి రావొద్దని చెబుతున్నారన్నారు. అందువలన స్పందించి తగిన ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోండి

పలు అంశాలపై సమీక్ష చేసిన ఎమ్మెల్యే చదలవాడ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట: ఎండకాలంలో మంచినీటి సమస్యలు రాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అధికారులకు సూచించారు. మంగళవారం మున్సిపల్ అతిథి గృహంలో పలు అంశాలపై మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణంలో రోడ్లు, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని, టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించే విధంగా చూడాలని కోరారు. అలాగే అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా వ్యవహరించాలని కోరారు. మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు, మున్సిపల్ ఎంఇ కనకారావు, డీఈ రఫీ, టీడీపీ నాయకులు వాసిరెడ్డి రవీంద్ర, గూడూరి శేఖర్, కొట్ట కిరణ్, కోపూరి బాబు, అధికారులు పాల్గొన్నారు.

నూలుమిల్లు కార్మికుడు ఆత్మహత్య



మృతుడు శశికాంత్‌దాస్

యడ్లపాడు: కుటుంబ కలహాలో మరేదో కారణాలు తెలీదు కాని నూలు మిల్లు కార్మికుడు పురుగు మందు సేవించి బలవన్మరణానికి పాల్పడ్డ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...యడ్లపాడు మండలంలోని ఓ నూలుమిల్లులో ఒడిశా రాష్ట్రం భద్రక్ జిల్లా కాన్పాడ్ గ్రామానికి చెందిన శశికాంత్‌దాస్ కొద్దికాలంగా తన వివాహ విషయంలో కుటుంబ సభ్యులతో విబేధాలు ఏర్పాడ్డాయి. దీంతో ఇల్లు విడిచి తమ సమీప బంధువు బృందావన్ మాలిక్‌తో కలిసి ఒడిశా నుంచి ఏపీకి ఉపాధి పనులకు వచ్చాడు. కొద్దికాలం నాదెండ్ల మండలంలోని ఓ మిల్లులో పనిచేసిన శశికాంత్‌దాస్ ఇటీవల యడ్లపాడు మండలంలోని ఓ నూలుమిల్లులో కార్మికుడిగా పనుల్లోకి చేరాడు. ఈ నేపథ్యంలో ఈనెల 23వ తేదీ రాత్రి 9.30 గంటల సమయంలో మిల్లు నుంచి బయటకు వెళ్లి తిరిగి వచ్చి బంధువు బృందావన్ మాలిక్‌తో కలిసి భోజనం చేశాడు. వెంటనే శశికాంత్ వాంతులు చేసుకోవడంతో మాలిక్‌కు అనుమానం వచ్చి స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్సలు నిర్వహించి మిల్లు యాజమాన్యం సాయంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 24వ తేదీ ఉదయం శశికాంత్ దాస్ (23)మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న మృతుడి అన్న బైలో చాన్‌మాలిక్ ఫిర్యాదుతో యడ్లపాడు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతికి సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తేలియాల్సి ఉంది.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

యడ్లపాడు: మండలంలోని దింతెనపాడు గ్రామంలో వేంచేసి ఉన్న నాగేంద్రస్వామి పుట్ట మిని తిరునాళ్ల మహోత్సవం మంగళవారం ప్రారంభమైంది. 1996 నుంచి నిర్విరామంగా కొనసాగిస్తున్న ఈ తిరునాళ్ల కోవిడ్ సమయంలో అలాగే ఆ తర్వాత ఎన్నికల కారణాలతో భారీగా నిర్వహించలేకపోయారు. ఈ ఏడాది గ్రామస్తులు సమష్టిగా గ్రామసభను ఏర్పాటు చేయడంతోపాటు కోలాటం, భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ వార్షిక తిరునాళ్ల సందర్భంగా వేకువజాము నుంచే భక్తులు రాక మొదలైంది. పుట్టలో పాలుపోసి ఇదే ప్రాంగణంలోని సుబ్రమణ్యేశ్వర స్వామి, శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పొంగళ్లు పొంగించి నైవేద్యాలు సమర్పించారు. గుడికి విచ్చేసిన భక్తులకు పలు రకాల ప్రసాదాలను పంపిణీ చేశారు. సాయంత్రం ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. దీంతో గ్రామంలోని వీధులు భక్తుల రాకపోకలతో సందడి నెలకొంది. రాత్రికి గ్రామస్తులే కాకుండా సమీప ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో హాజరుకానున్నారు.

క్లుప్తంగా..

వైభవంగా నిదానంపాటి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

నాదెండ్ల: చిలకలూరిపేట తొమ్మిదో వార్డులోని రజకకాలనీలో కొలువైయున్న శ్రీ నిదానంపాటి శ్రీమహాలక్ష్మీ అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అడిగొప్పుల పీఠాధిపతి ఆచార్య జ్యోతిష్యాలయ బ్రహ్మ చెంగాలం సింహాద్రిచార్యులు, శేషాచార్యులు ముందుగా ఆలయం వద్ద లక్ష్మీయాగం, చతుర్ యుగ రక్షణ, మహావిష్ణు హోమం నిర్వహించారు. తదుపరి జయాది హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. ముందుగా అమ్మవారికి గణపతిపూజ, విష్వక్సేనారాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, నవగ్రహ, నవదుర్గ, మహాగణపతి, ప్రసన్నాంజనేయస్వామి, నాగేంద్రుడు, అమ్మవార్లకు పంచామృతాభికం చేశారు. పీఠం వద్ద కుంకుమార్చన చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త కోటేశ్వరరావు, లక్ష్మీబాయి, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

జేఎన్‌వీలో ఇరువురు విద్యార్థినులకు సీటు

అభినందించిన విద్యాశాఖ అధికారులు



చిలకలూరిపేటటౌన్: 'అభ్యాసన, పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధ్యం' అని రుజువుచేశారు ఎంపీపీఎస్ రామచంద్రాపురం పాఠశాలకు చెందిన విద్యార్థినులు. పాఠశాలకు చెందిన మురికిపూడి నిఖిత, కంభంపాటి జాహ్నవి ఇటీవల నిర్వహించిన ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచారు. దీంతో మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయంలో స్థానం సంపాదించారు. వీరి విజయాన్ని గుర్తించి మండల విద్యాశాఖ అధికారులు ఎ.శ్రీనివాసరావు, వీవీఎస్ రత్నకళ మండల విద్యా వనరుల కార్యాలయంలో ఇద్దరు విద్యార్థులను, తల్లిదండ్రులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులను మంగళవారం సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో మరిన్ని విజయాలను సాధించాలన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరాలని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీనివాస అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

నాదెండ్ల: గణపవరం జాతీయ రహదారి పక్కన ఎంఎల్ టుబాకో కంపెనీ వద్ద సోమవారం శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద మంగళవారం పదహారు రోజుల పండుగ వైభవంగా నిర్వహించారు. ఈ నెల 10న శ్రీనివాస అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ జరిగిన విషయం విదితమే. ఇదేరోజు సీతాలాంబతల్లి (బొడ్డురాయి)వద్ద శివలింగాన్ని ప్రతిష్ఠించారు. గణపవరం గ్రామానికి చెందిన యనమండ్ర హనుమత్‌శాస్త్రి బృందం స్వామి వారిని అలంకరించి పంచామృతాభిషేకం, సుగంధ ద్రవ్యాలు, పంచభస్మాల అభిషేకం చేశారు. ఆంజనేయ సహస్ర నామార్చన, ఆకుపూజ నిర్వహించారు. హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమాలను మాజీ సర్పంచ్ వలేటి హిమవంతరావు, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

1 నుంచి యడ్లపాడు సొసైటీలో డిజిటల్ సేవలు

యడ్లపాడు: ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి యడ్లపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పి.ఎ.సి.ఎస్)లో పూర్తిస్థాయి డిజిటల్ సేవలు అందుబాటులోకి వస్తాయని సంఘ అఫిషియల్ పర్సన్ ఇన్‌చార్జి పీవీబీ చెప్పారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025ను పురస్కరించుకుని యడ్లపాడు సొసైటీలో డిజిటల్ సేవలను మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా సంఘ సభ్యులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన కంప్యూటర్ రేషనైజేషన్ చేసిన రికార్డుల వివరాలు, సొసైటీ సభ్యులకు అందించే వివిధ సేవలను వివరించారు. సంఘం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ డిజిటల్ సేవలతో సభ్యులకు కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. వచ్చేనెల ఒకటో తేదీ నుంచి పూర్తిస్థాయిలో డిజిటల్ సేవలను తమ సొసైటీ అందిస్తుందన్నారు.

తల్లిదండ్రుల పాత్ర అపారం

నూజెండ్ల: పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు విలువైన పాత్ర పోషించాలని పాఠశాల కాంప్లెక్స్ చైర్మన్ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని అయినవోలు గ్రామం బీసీ కాలనీ ఎంపీపీ స్కూల్లో వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు సుధారాణి సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో ఆడుతూ పాడుతూ ఆనందంగా విద్యను అభ్యసించాలన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. ఈ కార్యక్రమంలో పెద్దవరం ఎంపీపీ స్కూలు ప్రధానోపాధ్యాయులు ఘంటా నాగేశ్వరరావు, సుబ్రమణ్యం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రికెట్ బుకీలపై చర్యలు తీసుకోండి

- సంబంధిత యాప్‌లను నిషేధించాలి
- కరపత్రాలను ఆవిష్కరించిన ప్రజాసంఘాల నాయకులు

నరసరావుపేట: టాటా ఐపీఎల్ జరుగుతున్న నేపథ్యంలో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న బుకీలపై చర్యలు తీసుకోవాలని, ఆన్‌లైన్ యాప్‌లను నిషేధించాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం స్టేషన్ రోడ్డులోని గాంధీపార్కు వద్ద కరపత్రాలను ఆవిష్కరించి మీడియాతో మాట్లాడారు. ఐపీఎల్ క్రికెట్ సీజన్ నేపథ్యంలో అమాయక ప్రజలు, యువతను లక్ష్యంగా చేసుకొని క్రికెట్ బెట్టింగ్ ద్వారా ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని వారిని ప్రలోభ పెట్టి క్రికెట్ బెట్టింగులు నిర్వహిస్తున్న వారిని వదిలే ప్రసక్తే లేదని, వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షిస్తామని మంటూ ప్రభుత్వ అధికారులు ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. హైదరాబాదు సెంటర్ చేసుకుని క్రికెట్ బుకీలు బెట్టింగులు నిర్వహిస్తున్నారు, గత ఐపీఎల్ సీజన్లో స్థానికంగా శివారెడ్డి అనే అతను రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని, ఇంకా అనేకమంది అప్పులపాలై ఆత్మహత్యలు శరణంగా భావిస్తున్నారన్నారు. వడ్డీ వ్యాపారులు, పర్సనల్ లోన్ పేరుతో ఆన్‌లైన్ వడ్డీ వ్యాపారం కూడా ఆత్మహత్యలకు కారణమౌతున్నాయన్నారు. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం (పీడీఎం) రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, బీసీ నాయకులు బాదుగున్నల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పంట సంజీవని కుంటల ఏర్పాటు రైతుకు మేలు

ఉపాధి హామీ పథకం మండల ఏపీవో ఎం.లక్ష్మణరావు

బొల్లాపల్లి : పంట సంజీవని కుంటలు పథకంలో భాగంగా రైతులు తమ పొలాల్లో నీటి సేద్యపు కుంటలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఉపాధి హామీ పథకం మండల ఏపీవో ఎం.లక్ష్మణరావు తెలిపారు. ఉపాధి హామీ పథకంలో కూలీల ద్వారా రైతులు తమ పొలాల్లో సేద్యపు నీటి కుంటలను ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. సన్న, చిన్నకారు రైతులు ప్రభుత్వం నుంచి రాయితీ పొందవచ్చన్నారు. వేసవిలో పంటల సాగు, భూగర్భజలాల వృద్ధికి పంటసంజీవిని కుంటలు ఎంతో ఉపయోగకరమన్నారు. మండలంలోని 33 పంచాయతీల్లో 430 లక్ష్యంగా నిర్దేశించారన్నారు. వడ్డెంగుంట, ఎంసీపాలెం, గుట్లపల్లి, పేరూరుపాడు, రేమిడిచర్ల, రావులాపురం, పమిడిపాడు తదితర గ్రామపంచాయతీల్లో 200 పంట సంజీవిని కుంటలు ఆయా రైతుల పొలాల్లో ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపడమైందని తెలిపారు. రైతులు తమకు అనుకూలంగా 9.9, 20.20 పొడవు వెడల్పులతో కుంటలు ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. ఉపాధి హామీ పథకంలో కూలీల ద్వారా పంట సంజీవిని కుంటల నిర్మాణం జరుగుతుందని ఏపీవో తెలిపారు. ఆసక్తి గల రైతులు ఈ పథకంలో లబ్ధి పొందేందుకు ముందుకు రావాలని ఏపీవో పిలుపునిచ్చారు.

చెన్నకేశవ స్వామికి ఫాల్గుణ మాస సేవ

నూజెండ్ల: ఫాల్గుణ మాసం పురస్కరించుకుని నూజెండ్ల గ్రామంలో వేంచేసియున్న లక్ష్మీచెన్నకేశవ ప్రసన్నాంజనేయ స్వామి, శ్రీసుబ్రహ్మేణేశ్వర స్వామి వారికి విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ పూజారి కోసూరి రామమోహనచార్యులు మంగళవారం తెలిపారు. స్వామి వారికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ చేశారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

కాకతీయ అన్నదాన సత్రానికి విరాళాలు

శావల్యాపురం: మండలంలోని బొందిలిపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీఅడవి పేరంటాళ్ళమ్మ అమ్మవారి తిరునాళ్ల వేడుకలు ఈనెల 30న జరుగుతాయి. ఈసందర్భంగా తిరునాళ్ల వేడుకల్లో కాకతీయ కమ్మవారి అన్నదాన సత్రానికి దాతలు తమవంతు సహకారంగా విరాళాలు అందజేస్తున్నారని అన్నదాన సత్రం వ్యవస్థాపక కమిటీ సభ్యులు నాగుబడి వీరనారాయణ మంగళవారం తెలిపారు.మండలంలోని చినకంచర్ల గ్రామానికి చెందిన దావులూరి శ్రీనివాసరావు (బ్రిటీష్) -సుబ్బాయమ్మ దంపతులు తమ వంతు విరాళం రూ.15.116లు, మతుకుమల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మలీ్నడి కర్లుడు (బుజ్జి) -లక్ష్మి దంపతులు తమ వంతు సహాయంగా రూ.15..116 నగదును అన్నదానానికి అందజేసినట్లు వీరనారాయణ తెలిపారు.